ప్రపంచ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు మహాసభ విశేషాలు

[రైల్వే కార్మికనాయకుడు శ్రీ పి. కె కుమారన్ ఇటీవల మాస్కోలో జరిగిన 5వ ప్రపంచ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసుకు ప్రతినిధిగా వెళ్లారు ఆయన ఆ మహాసభ విశేషాలను యీ వ్యాసంలో వివరించారు ॥సం॥]

1962 డిసెంబరు 4 వ తారీఖు నుండి 15 వరకూ మాస్కోలో 5 వ ప్రపంచ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు మహాసభ జరిగింది. ఆ మహాసభకు 97 దేశాలనుండి 958 మంది ప్రతినిధులూ, అతిథులూ, పరిశీలకులూ వచ్చారు ఆ ప్రతినిధులు 14 కోట్ల 29 లక్షలమంది కార్మికులకు ప్రాతినిధ్యంవహిస్తున్నారు 4 వ మహాసభలో పాల్గొన్న ప్రతినిధుల సంఖ్యకన్నా, ఈ 5 వ మహాసభలో 3 కోట్ల 60 లక్షలమంది అధికంగా పాల్గొన్నారు మూడవ మహాసభకన్నా 5 కోట్ల 80 లక్షలమంది అధికంగా పాల్గొన్నారు.

ఆఫ్రికానుండి 94, అమెరికా, లాటిన్ అమెరికాదేశాల నుండి 217, ఆసియా వగైరా ప్రాంతాలనుండి 154, యూరపునుండి 462 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ ప్రతినిధుల్లో వివిధ పరిశ్రమలకు చెందినవారున్నారు (ఇంజనీరింగు, ఎలెక్ట్రికల్, రవాణా, తంతి, తపాలా వగైరా). వీరిలో ఉపాధ్యాయులు, పాత్రికేయులు, రచయితలు, న్యాయవాదులు కూడా వున్నారు. ఐ. యల్. ఓ. అంతర్జాతీయ ప్రజాస్వామిక న్యాయవాదుల సంఘం, మహిళల అంతర్జాతీయ ప్రజాస్వామ్యసమాఖ్య, ప్రపంచ యువజన సమాఖ్య, అంతర్జాతీయవిద్యార్థి సంఘం, విరాళ యూనెస్కో వగైరా సంస్థల ప్రతినిధులు ఈ మహాసభలో పాల్గొన్నారు.

ప్రపంచమందంతటా కార్మికలోకంలో ప్రపంచ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు సంస్థ ఎక్కువ బలాన్ని సంపాదించుకుంటోందనీ, ఎక్కువ విశ్వాసాన్ని చూరగొంటోందనీ యీ మహాసభ రుజువు చేసింది

ఈ సంస్థ ప్రధాన కార్యదర్శి లయీనా పెయిల్లాంట్ నివేదికను సమర్పిస్తూ యిలా చెప్పారు. "ప్రపంచంలో రెండు విభిన్న సామాజిక వ్యవస్థల బలరేఖిందిన తరుణంలో ఈ మహాసభ జరుగుతోంది. శ్రామికప్రజలకు నిజమైన ప్రజాస్వామ్యమూ, స్వాతంత్ర్యమూ, సంక్షేమమూ, సౌఖ్యమూ ఉండే నూతన జీవితాన్ని ప్రపంచంలో మానవాళిలో మూడవ వంతు ఇప్పటికే నిర్మిస్తోంది. సోషలిస్టు వ్యవస్థలో అధికారం శ్రామికప్రజలిది.

ఈ వ్యవస్థలో ఉత్పత్తి, సూర్యుడి, సాధనాల యజమానులు శ్రామికులు, అట్టి సోషలిస్టు వ్యవస్థ, మానవజాతి పురోగమనానికి నిర్లక్ష్యాత్మక శక్తిగా రూపొందింది.

అయుధపోటీ నిరాయుధీకరణ

పెట్టుబడిదారీ దేశాల్లో పొగుతున్న ప్రమాదకరమైనట్టి, భారమైనట్టి ఆయుధ పోటీ మూలంగా, ప్రజలకు చెందిన సంపదను గుత్త పెట్టుబడిదారులు కాజేయటానికి అవకాశం కల్గుతూంది. దేశ బడ్జెటుల్లో ప్రధాన భాగం సైనిక వ్యయంక్రింద ఖర్చయిపోతుంది. అట్లా జరగనిచో గృహాలు, పాఠశాలలు, ఆస్పత్రులు వగైరా కట్టడానికి ఉపయోగపడుతుంది. అంతేకాక ఆయుధ ఉత్పత్తిదార్లు నమ్మలేనంత లాభాలను కడిస్తున్నారు. కోట్లాది నిరుద్యోగులకు కామమాత్రపు వేతనం లభిస్తుంది ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా వగైరా దేశాల్లో, ఆకలి క్రమంగావుంది. ఈ విధానం కలసి, పెట్టుబడిదారీ దేశాల్లోనూ, కలసి, బడుగుదేశాల్లోనూ ఎక్కువగా బాధలు పడేది కార్మికులూ, సామాన్య ప్రజలూను. శ్రామిక ప్రజల ప్రయోజనాలకు విరుద్ధమైనది యుద్ధవిధానం. అందు కలన, ప్రపంచాన్ని యుద్ధపు అంచున నిలబెడుతూన్న గుత్త పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా యీ శ్రామికులూ, సామాన్య ప్రజలూ నిర్లక్ష్యాత్మక పోరాటాన్ని సాగించడానికి హేతువున్నది. శాంతినీ, న్యాయాన్నీ ప్రేమించేవారందరూ, ఎక్కువ వేతనాలూ, ఎక్కువ పెన్షన్లూ, భత్యాలూ, సౌఖ్యమైన యిల్లూ, పిల్లలకు పాఠశాలలూ కోరేవారందరూ, తమ యావచ్ఛక్తినీ వినియోగించి గుత్తపెట్టుబడిదార్లతో పోరాటం సాగించాలి

కాని, నేడున్న పరిస్థితుల్లో యుద్ధాన్ని తెచ్చిపెట్టాలా, శీఘ్రమార్గాలా అన్న విషయాన్ని సామ్రాజ్యవాదులు నిరంకుశంగా నిర్ణయించలేరు. ఘటనల గమనాన్ని నిర్ణయించుటకు ఇతర శక్తులున్నాయి. 1957 నాటి నుండి 22 దేశాలు విముక్తిపొందాయి ఈ పరిణామాన్ని సామ్రాజ్యవాదులు నివారించలేకపోయారు. ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా ప్రజలు కలసి దోపిడీ వర్గాలనుండి విముక్తి పొందడానికి దృఢనిశ్చయంతో పోరాటం సాగిస్తున్నారు. అట్టి దేశాలప్రజలూ, నూతనంగా విముక్తి పొందినట్టి తటస్థదేశాల ప్రజలూ, అన్నిటికన్నా శాంతియుతమైన బలీయమైన సోషలిస్టు శిబిరమూ నేడు అంతర్జాతీయ విధానాన్ని నిర్ణయించేశక్తులు. ఈశక్తులకు తమ స్వాతంత్ర్యాన్ని దృఢతరం చేసుకోవడానికీ, తమసమాజాన్ని పునర్నిర్మించుకోడానికీ, కలసిపోవనుండి మిగిలిన మానవజాతిని విముక్తి చేసేటందుకూ శాంతికావాలి. ఈపరిస్థితుల్లో యుద్ధం అనివార్యంకాదు, యుద్ధాన్ని నివారించవచ్చు

మన కాలంలో అంతర్జాతీయ కార్మికవర్గం అగ్రగామిశక్తి. ప్రపంచపు భవిష్యత్తు ప్రస్తుతతరమూ, భావితరాల మానవజాతిభవిష్యత్తూ ఈ అంతర్జాతీయ కార్మికవర్గం చేతుల్లోవుంది. అందువలన, వివిధ్న సామాజిక వ్యవస్థలు కలిగిన దేశాలమధ్య శాంతియుత సహజీవనానికి హామీ ఏర్పడేందుకు కార్మికులూ, ట్రేడ్ యూనియన్లూ తమ అన్ని శక్తులనూ సమీకరించాలి.

శాంతియుత సహజీవనమంటే ..

శాంతియుత సహజీవనమంటే, అంతర్జాతీయ వివాదాలకు యుద్ధం పరిష్కార సాధనం కాకుండా చేయడం. శాంతియుత సహజీవనమంటే అంతర్జాతీయ ఉద్రిక్తతను తగ్గించడం, శాంతియుత పోటీని పెంపొందించడం. శాంతియుత సహజీవనమంటే, పెట్టుబడిదారీ దోపిడీని, కలసిపోవనూ, లేదా వర్గ సహకారాన్ని ఆమోదించడమనే అర్థం కాదు. పైపెచ్చు సహజీవనానికై సాగే పోరాటం, పెట్టుబడిదారీ దేశాల్లో వర్గ పోరాటంలో, పెద్ద వెల్లువకుపోయే అవకాశాలను సృష్టిస్తుంది, కలసి, అస్వతంత్ర దేశాల్లో సాగే జాతీయ విముక్తి పోరాటాల్లో పెద్ద వెల్లువకు అవకాశాలను సృష్టిస్తుంది అంతర్జాతీయ ట్రేడ్ యూనియన్ సంబంధాలను అభివృద్ధి చేసుకోవటానికీ, కార్మికుల్లో ఐక్యతను పెంపొందించడానికీ ఆపోరాటమంతా తోడ్పడుతుంది; ఆ పోరాటమే అంతిమంగా, పెట్టుబడిదారీ విధానంపై కార్మికవర్గం సుదినిజయం సాధించడానికి హామీ ఏర్పరుస్తుంది

ప్రపంచంలో కాల్గవభాగంలో స్వేచ్ఛగల ప్రజానీకం వుంది; కాబట్టి భవిష్యత్తుకు యజమానులు; వారి సౌభాగ్యానికి నిర్మాతలు. అట్టి ప్రజలు ప్రపంచంలో అత్యంత న్యాయసమ్మతమైన సామాజిక వ్యవస్థను ఇప్పటికే రూపొందించుకొంటున్నారు. ఈ పరిస్థితి ప్రపంచ కార్మికులపైనా, ప్రపంచ ట్రేడ్ యూనియన్ ఉద్యమంపైనా అద్భుతమైన ప్రభావాన్ని కలుగచేస్తుంది

పెట్టుబడిదారీ దేశాల్లో జాతీయ దాయంలో సగంకన్నా ఎక్కువభాగం అల్పసంఖ్యాకవర్గమైన పెట్టుబడిదారీ వర్గం కాజేస్తుంది అదే సోషలిస్టు దేశాల్లోని ఆదాయాల్లో మూడువంతులు ప్రజల భౌతిక సాంస్కృతికఅవసరాలకు వినియోగింపబడ్తుంది.

గుత్తపెట్టుబడిదారులు తమ లాభాలను పెంచుకోవడానికాను, క్రమదోపిడీ చేసుకోవడం ఉద్ధృతంచేస్తున్నారు. వారి దోపిడీని కట్టుదిట్టం చేస్తున్నారు, కార్మికుల జీవనప్రమాణాలపై దాడిచేస్తున్నారు. చివరకు కార్మికవర్గానికీ, ప్రజలకూ ప్రజాస్వామ్య హక్కులూ, ట్రేడ్ యూనియన్ హక్కులూలేకుండా చేస్తున్నారు. పెట్టుబడిదారీ దేశాల్లో అధికశాతం పని చేయటం, త్వరితంగా పనిచేయటం సామాన్యలక్షణమైపోయింది ఈ ఉద్ధృతనూ, ఈ అధిక పనిగంటల భారంగా పారిశ్రామిక జబ్బులూ, పని ప్రమాదాలూ ఎక్కువవుతున్నాయి.

చాలా దేశాల్లో కార్మికులు కష్టభూయిష్టమైన పోరాటాలద్వారా సాధించిన అధిక వేతనాలు, ధరల పెరుగుదలతోపాటు ఉండడం లేదు. గుత్త పెట్టుబడిదారులే వారి తమ దోపిడిని ఉద్ధృతం చేసుకోవటం ధరలను పెంచుతున్నారు.

భారతదేశంలో పెట్టుబడిదారీ విధానాలు

బడుగుతనంగా వున్న పెట్టుబడిదారీ దేశాల్లో, కార్మికుల జీవనపరిస్థితి కడు తెల్లవ్వడమూ, నిరక్షర తిండిలేక పోరాటంతోనూ, నిరక్షరాస్యతతోనూ, అప్పులతోనూ నిండివుంటున్నాయి. ఆసియాలో బాధలు మరింత విస్తృతంగా వున్నాయి. జాతీయాదాయాలను పెంచడానికి చర్యలు తీసుకొన్నప్పటికీ జాటికలన కార్మికుల స్థితిగతుల్లో నిజమైన అభివృద్ధిలేదు ఉదాహరణకు భారతదేశాన్ని తీసుకోండి, 1951 నుండి జాతీయాదాయం 42 శాతం పెరిగింది. కాని, ఆ పెరుగుదలకలన పట్టణ, గ్రామీణ ప్రజాబాహుళ్యంలో ఎక్కువభాగం ఆదాయం

(8 వ పేజీ 5 వ కాలంలో)

సంక్రాంతిపర్వం

శ్రీ 'భాను'

ప్రాచ్యదిశన అరుణవర్ణము
కుంకుమ ఉంకువగ నిచ్చెను
పక్షిలోకపు మధురనాదము
సంగీతంబును సంతరించెను,
హర్షప్రకర్ష మిళితముగ
సంక్రాంతి చను దెంచెన్
భోగిమంటల జ్వాలలలో
పీగిపోయెను శీతుపరువము
కాంతబృందపు కబురులలో
కాంతివీడెను బంతిపూవులు
ధాన్యలక్ష్మి సిరులనవ్వులో
ధన్యమాయెను నరులతృప్తి
రాగిభోగము హెచ్చెను
సంక్రాంతి పర్వము వచ్చెను
ఉదయభానుని కిరణస్తోమము
ఛేదించె తెలిమంచు మునుగును
హరిదాసు మధుర సంకీర్తనములు
తటియాయె జనులకు నిదురలేవగ
సిగ్గుమొగ్గల చేతివాలున
ముగ్గు లధికములాయెను
గొబ్బిపూవుల కొమరులోన
గుబ్బెతల తలవులూ రెను
పర్వసంతస ప్రభలలో
ఉర్వి కలకల లాడెను.

శ్రీ పి. కె. కుమారన్

భారతదేశంతో బల్గేరియా వాణిజ్య సంబంధాలు

భారత ఎగుమతులు $8\frac{1}{2}$ రెట్లు.

బల్గేరియా ఎగుమతులు 12 రెట్లు పెరిగినవైనం

1958 లో జరిగిన మొట్ట మొదటి వాణిజ్య ఒడంబడికతో బల్గేరియా, భారత దేశాల వ్యాపార సంబంధాలు మొదలయాయి. 1960 మార్చి 8 న యీ రెండుదేశాలమధ్య కొత్త వాణిజ్య ఒడంబడిక జరిగింది దీని ననుసరించి బల్గేరియా భారతదేశంనుండి కాఫీ, మిరియాలు, మసాలాదినుసులు, వనస్పతి నూనెలు, నల్లమందు, ఉన్ని, ఉన్నిబట్టలు, నూలుబట్టలు, గోగుసార వస్తువులు, లక్క, చర్మాలు, పాదరక్షలు, చేతిపని వస్తువులు మొదలైనవి దిగుమతి చేసుకుంటుంది. భారత దేశానికి యంత్రాలు, ఎలెక్ట్రిక్ మోటార్లు, ఇన్సులేటర్లు, మీటర్లు, విద్యుత్ తీగెలు, అమోనియమ్ బైకార్బొనేట్, గంధకం, రసాయనిక ఎరువులు, సోడియమ్, సైక్లోట్ తదితర రసాయనిక పదార్థాలు, రంగులు, ఫోటోగ్రాఫిక్ వస్తువులు ఎగుమతి చేస్తుంది. ఈ రెండు దేశాల మధ్య వ్యాపారం ఈ దిగువ రీతిని పెరిగింది

1967 = 100	1958	1959	1960
మొత్తం బల్గేరియాకు – భారత వ్యాపారం	148	658	848
భారతదేశానికి బల్గేరియాకు ఎగుమతులు	178	568	1185
భారతదేశంనుండి బల్గేరియాకు దిగుమతులు	104	762	470

మూడేళ్ళలో వ్యాపారం 8 రెట్లు పెరిగింది; భారతదేశానికి బల్గేరియాకు ఎగుమతులు సుమారు 12 రెట్లు పెరిగాయి.

వ్యాపార స్వరూపం కూడా బాగా మారింది. మొదట్లో బల్గేరియా భారతదేశానికి కొద్దిగా గులాబీ అత్తరు ఎగుమతి చేసేది. అలాంటిదేనాడు యంత్రాలు, రసాయనిక పదార్థాలు ఎగుమతి చేస్తూంది. భారతదేశం ఎక్కువగా మసాలాదినుసులు, లక్క, గోగుసార, చేతిపని వస్తువులు ఎగుమతి చేస్తూంది

ఉభయదేశాల మధ్య వాణిజ్యాభివృద్ధికి గొప్ప అవకాశాలున్నాయి. బల్గేరియా తన "మెర్నో ఎక్స్‌పోర్ట్" సంస్థద్వారా భారతదేశానికి పూర్తి పారిశ్రామిక ప్లాంట్‌లను సప్లయి చేయగలదు. ఈ సంస్థ సిరియా, ఇరాక్, ఈజిప్టు, చైనా, అల్బేనియా తదితర దేశాలకు వస్తువులు ఇదివరకే సప్లయి చేసింది.

1960 లో జరిగిన 20 వ ప్లావ్‌డివ్ అంతర్జాతీయ ప్రదర్శనంలో భారతదేశం పాల్గొనడం ఉభయదేశాల వ్యాపార సంబంధాల యితోధికాభివృద్ధికి తోడ్పడింది ఇప్పుడు బల్గేరియా న్యూఢిల్లీ పారిశ్రామిక ప్రదర్శనంలో పాల్గొంటున్నది.

"డబ్బింగ్" చిత్రాలు

1961లో 54 చిత్రాలు తెలుగులో విడుదల అయాయట. వీటిలో తెలుగు చిత్రాలన్న తెలుగులో "డబ్" చేసిన చిత్రాలు ఎక్కువట వీటిలో నేను స్వయంగా చూసినవి బహుతక్కువ జాబితాలో మాత్రమే చేసినవీ, అచ్చ తెలుగువీ కూడా ఉన్నాయి.

డబ్బింగ్ చిత్రాలతోనూ న్యూనత ఉండనవసరం లేదనుకుంటాను. అచ్చ తెలుగు-చిత్రాలలో తెలుగు జీవితమూ, తెలుగు సంస్కృతీఅంటూ ఏమీ ఉండటంలేదు గనకా, తెలుగు చిత్రాలలో కొంతకాలం బెంగాలీ వగైరా రాష్ట్రేతర కథల ఆధారంతో తీస్తున్న వేగనకా, మన ప్రేక్షకులు అచ్చగా తెలుగు సినిమాలే చూస్తామని భీష్మించుకోకూడదు. అవకాశం దొరికితే హిందీ వగైరా ఇతర భాషల చిత్రాలుకూడా చూసి ఆనందిస్తూనే ఉన్నారు గనకా, డబ్బింగ్ చిత్రాలను తక్కువ చేయనవసరంలేదు. వ్యాపారదృష్టితో తయారుచేసే సినిమా చిత్రాలన్నింటిలోనూ "సినిమాత్వం" ఒకటిగానే ఉంటుంది.

ఇందుకు అసలు కారణం మానవుల మనోవికాసాలలో వైవిధ్యం చూపగలంత సృజనాత్మక శక్తి రచయితలలోనూ, నటులలోనూ, డైరెక్టర్లలోనూ లోపించటం తల్లి సినిమా ప్రేమా, సినిమా దుఃఖం, సినిమా శౌర్యం, సినిమా మాతృత్వం, సినిమా పాతివ్రత్యం వగైరాలు కొంత "స్టాండర్డైజేషన్" పద్ధతాయనుకోవచ్చు. ఇందుకు మనం సినిమా కళాకారులవ్వరినీ తప్పుపట్టి లాభంలేదు. సాహిత్యంలో అదివరకే ఉన్న కథలలో ఏదో ఒకటి ఏరుకొని దాన్ని స్క్రిప్టుగాచేసే అవకాశం స్క్రిప్టురాసేవారికి ఉండదు. చిత్రనిర్మాత సినిమా చిత్రం తీద్దామనుకున్నాక అతనికే కథలకోసం వేటాడక తప్పదు. కథ దగ్గరనుంచీ ఎడిటింగ్ దాకా ఎప్పటికప్పుడు వంట తయారైనట్టు కావాలి. అందుచేత సినిమా చిత్రం యొక్క పిండోత్పత్తి దగ్గరనుంచీ సినిమాకాలావరణం తప్పకుండా ఉండదు. సినిమాచిత్రాన్ని కొలవటానికి సినిమా ప్రమాణాలంతప్ప మరేదీ వుండవు.

పైన చెప్పిన స్టాండర్డైజేషన్‌కు మరొక కారణం సెన్సార్‌బోర్డు నిర్మించిన చట్రంకూడా అయివుండవచ్చు. ఈ భావాలను ఈవిధంగానే ప్రదర్శించాలని సెన్సార్‌బోర్డులో ఉంటకపోవచ్చు కాని ఎటు అడుగువేస్తే ఏం మప్పు వస్తుందోనని నిర్మాతలు ఒకరు "తప్పించుకున్న మార్గాన మరొకరుగా పయనం ఆరంభించేసరికి "సినిమాత్వానికి" బాటలు కొన్ని ఏర్పడ్డాయి. ఉదాహరణకి, ప్రేమ ఘట్టాలలో కౌగిలింతలు నాయికను వెనకనుంచి ఆలింగనం చేసుకోవచ్చు ఎదురుగా ఆలింగనం చేసుకుంటే నాయిక రొమ్ములకు చేతులు అడ్డం పెట్టుకోవాలి! హిందీ, తమిళ్, తెలుగు వగైరా సిక్చర్లతంటిలోనూ ఇదే చూసి నాక ఇది సెన్సార్ ఫలితంగా ఏర్పడిన మార్గమని నాకు అర్థమయింది.

డబ్బింగు చిత్రాలు మన ప్రేక్షకుల రసపిపాసను చెప్పుకో దగినంతగా విస్తరింపక పోయినా, తారాచ్ఛటకు మరింత విపులమైన అవకాశాలిచ్చాయి. అనేక మంది తమిళతారల నటనా ప్రాశస్త్యాన్ని మన ప్రేక్షకులు ఆనందించ గలుగుతున్నారు.

డబ్బింగు విద్యలో మనరచయితలూ, ఆర్టిస్టులూ గొప్ప నైపుణ్యం సంపాదించారు. శివాజీ గణేశన్ చేత తెలుగు మాట్లాడిస్తున్న చంద్రూ, తంగవేలు చేత తెలుగు మాట్లాడిస్తున్న సత్యం, సావిత్రినీ, రంగారావునూ అరవంనుంచి తెలుగులోకి తర్జుమా చేస్తున్న డబ్బింగు ఆర్టిస్టులూ ప్రతిభావంతులని ఒప్పుకోక తప్పదు. ఎం. ఆర్ రాధాను "పాప మన్నిప్పు"నుంచి "పాప పరిహారం" లోకి దించిన డాక్టరు రాజారావుకు "అకాడమీ అవార్డు" ఇవ్వవచ్చు వీరందరికన్నా ఉండి, అందరికన్న క్రమపడి, డబ్బింగ్ చిత్రాల విజయానికి హేతువుగా దోహదంచేసేవాడు రచయిత. ఈ పనిలో దక్షతచూపిన వారు త్రిత్రి, అనిసెట్టి మొదలైనవారు కూడా ప్రశంసార్హులు. త్రిత్రి డబ్ చేసిన చిత్రాలు నేను చూడటం పడలేదుగాని అనిసెట్టివి చూశాను. ఆయన కృషి ప్రశంసనీయంగా కనబడింది.

చిత్రాలకు డబ్ చెయ్యటం రెండో రకం నిర్మాతలపని అనుకున్నానో, ఒక భావంలో జయప్రదంగా నడిచిన చిత్రాన్ని మరొకభావంలో తీసేటప్పుడు ఆ భావపు మొదిన ప్రేక్షకుల అవరాభిమానాలు సంపాదించుకొన్న కారణంచే వ్యాపారరీత్యా తమకు హెచ్చు లాభమనో కొందరు నిర్మాతలు ఇతర భాషా చిత్రాలను "రీమేక్" చేస్తున్నారు. ఇటువంటిప్రయత్నాన్ని చట్టరీత్యా అరికట్టటం సాధ్యంకాదు గాని, ప్రస్తుత జాతీయ పారిశ్రామిక, ఆర్థిక పరిస్థితులలో ఇది అంత హర్షణీయమైన పనికాదు.

రష్యాలో నిర్దుష్టంగా చిత్రాలను డబ్ చేసే సాంకేతిక విభాగాలు అవలంబిస్తూవస్తున్నారు. అమెరికా, ఇంగ్లండు మొదలైన దేశాలలో విదేశ చిత్రాలకు ఇంగ్లీషు "సబ్ టైటిల్స్" వాడుతున్నారు. మనదేశంలో నిరక్షరులు కూడా చిత్రాలు చూస్తారు గనక "సబ్ టైటిల్స్" కన్న డబ్బింగే ఉపయుక్త

(మిగతా 8 వ పేజీ 7 వ కాలంలో)

ఒల్లమాలిన ప్రేమ

—శ్రీ బుయ్యా రత్నం

ఒల్లమాలిన ప్రేమ ఒలకబోస్తారురా!
కల్లబొల్లికథలు వల్లవేస్తారురా!
ఓటిచ్చె వరకేనురా! ఈ ప్రేమ
నీకెక్కె వరకేనురా! ॥పు॥

మాటమాటకు మంత్రి మన యింటి కొస్తాడు
పూటపూటకు మనల పీడిస్తువుంటాడు
ఓటెవరి కిస్తావో మాటివ్వమంటాడు
యోచించవలెనంటె కోపించి చూస్తాడు ॥ఒ॥

మొఖమాట పడి మనం ఒక మాట జారితె
అఖిలాంధ్ర ప్రజలకు అన్యాయ మవుతాది
యోచించి మాటివ్వరా! సమయాన
వంచితుడ వవబోకురా! ॥ఒ॥

మోసగించీ మనల ముందు గెలిచినవీళ్ళు
మళ్ళి తిరిగీవచ్చి మన ఓటు అడిగేరు
మోసాన్ని తెలుసుకొనరా! కాంగ్రేసు
వేషాన్ని తెలుసుకొనరా! ॥ఒ॥

కౌలుదార్లను వారి కాళ్ళిరిగగొట్టారు
బంజరూ రైతులను బేదఖలు చేశారు
మోసగాళ్ళే వీళ్ళురా! కాంగ్రేసు
వేషగాళ్ళే వీళ్ళురా! ॥ఒ॥

వేదికలపై నిలిచి వేదవాక్కులు బలికి
ఎన్నికల తరువాత ఏమి జేసిరో వీళ్లు
మనమంత చూశామురా! కాంగ్రేసు
మోసాన పడవద్దురా! ॥ఒ॥

మాటతప్పనివారు మంచి చేసినవారు
కష్టపడ్డావాళ్ళ కమ్యునిస్టువాళ్ళ
నిలబెట్టి చూడాలిరా! ఈసారి
గెలిపించి చూడాలిరా!! ॥ఒ॥

విశాలాంధ్ర

సీరియల్ నవల

★ రక్తభూమి ★

శ్రావణశ్రీ

పూర్వకథ

[భద్రయ్య వేసినఎత్తు పారింది రామయ్య తాను చేసిన బంజరును వదలుకొని, భద్రయ కిచ్చాడు భద్రయ్య పంటను యింటికి తెచ్చుకున్నాడు రామయ్య చేసిన ద్రోహానికి మంగులూ, వాళ్ళు బాధపడ్డారు రత్తికి, భద్రయ్యకూ గల అక్రమ సంబంధంగురించి తెలిసిన చంద్రమ్మ ఆత్మహత్యా ప్రయత్నం చేసుకుంది చివరకు భద్రయ్య డాక్టర్ సుజనారావు వద్దకు వెళ్ళకతప్పలేదు ఆయనవచ్చి ఆమె ప్రాణాన్ని రక్షిస్తాడు]

"చేస్తే చెయ్యనివ్వండి మీరు పట్టుకు పిరికివాళ్ళయి పారిపోవద్దు ప్రతిఘటించి నిలవండి అప్పుడే మీభవిష్యత్తుకుపుట్టాది. అప్పుడేమీకుజయం" సుజనారావు ఉద్రిక్తుడయ్యాడు ఇంచుమించు అందరికీ ఉత్సాహం హెచ్చింది ఆఉత్సాహంతో కూడిన ఉద్రేకంతోనే "సుజనారావుగారికీ జై!"అన్నినినాదం భువనభాంతరాళాలు భోషాణ ధ్వనిం చేట్టుగా వాళ్ళోటిపెంటు వెలువడింది. సుజనారావు వాళ్ళను ఆగమని గద్దించాడు. వాళ్ళు తక్కువ ఆగిపోయారు అందరూ కదిలి కొంతదూరం వచ్చేసరికి మంగులు, క్రిష్ణయ్యలు ఎదురొచ్చారు.

"ఏమైంది క్రిష్ణయ్యా" అడిగాడు ఆగి

"తెలిసింది. లంబాడీపేటెల్లి వాళ్లను సాగదీస్తే - మొన్నరాత్రి పెన్నెట్లో ఎదురుబొదురు జల్లకేసి రెండు బళ్ళనిండుగా జొన్నకంకులు నింపి, రామయ్యా, యింకెవరో వాగుదారిన పూళ్లోకి తోలుకెళ్లినట్లు చూశామని చెప్పారు."

"అట్లా చెప్పిందెవరు?"

"భూయ్యాగాడు"

అందరూ కలిసి లంబాడీపేట కొచ్చారు ఎవరూ నుడివకుండా వాళ్లను తూర్పు పనిచేసుకొంటున్నారు. మొగళాళ్ళు కుగ్గలమీద జనపనార పట్టాలు నేస్తున్నారు. ఆడవాళ్ళు దంతపుగాజులు గల గల మోగుతూరాండగా, రాట్నం తిప్పి నూర ఒకంక తుకున్నారు

"ఒరేయ్ భూయ్యా" నేత నేస్తున్న భూయ్యాగాణ్ణి సుజనారావు పిలిచాడు వాడు నేస్తున్న మగ్గాన్ని వదిలి దగ్గర కొచ్చాడు.

"ఏంరా మొన్నరాత్రి ఇటు బండ్లు వెళ్ళటం నువ్వుచూశావా" అడిగాడు.

"చూచినిగా?"

"ఎప్పుడూ?"

"చప్పగం రేత్తిరి దాటినాక"

"అప్పటి నాక నువ్వెందుకున్నావూరికి?"

"మగ్గంనేచుకొంట్టన్నా"

"అప్పుడేం మగ్గంరా?"

"ఎన్నెల్లకడా బాబూ"

"అంతేగాని, నువ్వూ, నీ పరివారం వాళ్ళల్లో కలవలేదన్నమాట."

"బాబేలేద్దా బాబూ"

సుజనారావు వాణ్ణింతకన్నా ఎక్కువ అడగదలచుకోలేదు. క్రిష్టయ్య మంగులు తక్షణమే వెళ్ళి భద్రయ్య యింటిని సోదా చేస్తామన్నారు.

"వొద్దు అదింకా మీదా కావుండవు. ఉన్నా మిర్మల్ని గేటుదాటి లోనికి రానివ్వరు."

"శేనుపెడితే?" అడిగేడు మంగులు

"వొరేయ్ నీకేం వాళ్ళమీదేం పనిచేస్తుందిరా. ఇలాంటి నీ వాళ్ళ మందు ఉఫ్ అంటే పేలాపిండిలా ఎగిరిపోతై వాళ్ళు డబ్బుమీద అధికారులేరా"

సుజనారావు నిరసన దృష్టాన్ని వెలిబుచ్చాడు.

"ఇంక నడవండి" అందర్ని హెచ్చరించాడు.

అందరిలో మూ చలనం కలిగింది. ఉత్సాహపూరితమైన ముఖాలతో ముందుకు సాగిపోయారు.

* * *

భద్రయ్య అప్పుడే భోంచేసి కాసేపు కూర్చున్నాడు. భార్య అందించిన తమలపాకు, పక్కా నోట్లోపెట్టి నమలుతున్నాడు. భార్యతో ఏవో మాటల్లాడదామని వుద్దేశపడగా మధ్యలో రఘుపతి కనిపించకుంటూ వచ్చాడు.

"ఏం రఘుపతి వచ్చావ్!" వీధి గుమ్మందాటి వస్తున్న రఘుపతిని అంత దూరాన వుండగానే అడిగాడు.

రఘుపతి మాట్లాడకుండా వెళ్లొచ్చి అతని దగ్గరగా వచ్చి కూర్చున్నాడు.

"విన్నారా ఈ సంగతి?" ఆందోళన పడుతూ అడిగాడు.

"ఏమిటది?" భద్రయ్య ఆశ్చర్యాన్ని వెలిబుచ్చాడు

"మంగులుగా కొక్కడే అతి కొంటే, వాడికోడు ఐదుగురు బాటసారులు వెళ్ళి మంగుల స్వాధీనం చేసుకోబోతున్నారు"

"నిజం?" 'చా' భద్రయ్య జడుపుకు లాడుతూ ప్రశ్నించాడు.

"నిజం! నీ కళ్ళను పురాణాలిచ్చింది. చా. సుజనారావేనట"

"ఆయన అంతకాదికొచ్చాడా?" మధ్యలో భార్య చంద్రమ్మ కల్పించుకొని భద్రయ్య నడిగింది.

"ఎంతకాదికొచ్చి వస్తాడు. కాదిలేం పోయింది. పేదమ్మి కక్కడ్డా పుడికొలపటమేగా మన మీ పి!. ...అసలు ఈ సంగతి నీకెట్లా తెలిసింది రఘుపతి?"

"తెలియట మేమిటండి - పూరంలా కోడైకూస్తుంటేను ఇవ్వాళ్ళపుదయాన్నే

(మిగతా 6 వ పేజీ)

ప్రతి చుక్క
మీ రక్తమును
శుద్ధి చేయును!

రక్తమేగదా! అటు శరీరమునకు, ఇటు మెదడుకు ఆధారమైన ప్రతి చిన్న ధాతువునకు శక్తినిచ్చుచూ ప్రాణమును నిలుపునది అట్టిరక్తము మలినమైనపుడు వచ్చే ప్రమాదముల నొకసారి ఆలోచించుడు! తరచుగా దురద, పుండ్లు, రసికారుట, గజ్జి, బొబ్బలు, వాతరోగం, పొక్కులులాంటి వ్యాధులు వచ్చి మీ జీవితాన్ని దుర్భరం చేస్తూవుంటాయి.



సారిబాదిసలస దశాబ్దాలుగా జగత్ప్రఖ్యాతమైన రక్తశుద్ధికారిగాపేరు గాంచినది. ఇది విరేచనములు సులభముగా విసర్జింపచేయును. అన్ని చర్మ వ్యాధులను, రక్తమాలిన్యముచేతల్లు యితర వ్యాధుల నివారించును కాలేయమును బాగుచేయును. ఆకలి కల్గించును ఆ విధంగా బలమైన కొత్త రక్తమునిచ్చి మీ ఆరోగ్యమును వృద్ధి చేయును.

సారిబాదిసలస

ఉత్తమ రక్తశుద్ధికారిణి



తయారీదారులు:
డా॥ జోగేశ్‌చంద్ర ఘోష్, ఎం. ఎ, ఆయుర్వేదశాస్త్రి, యఫ్. పి. యస్. (లండన్), యం. పి. యస్. (అమెరికా), భారతప్రభుత్వ కాలేజీ మాజీ కెమిస్ట్రీ ప్రొఫెసర్.

సాధనా
ఔషధాలయ,
డక్కా
ప్రపంచంలో అతి పెద్ద ఆయుర్వేద సంస్థ

కలకత్తా సెంటరు: డా॥ గణేశ్‌చంద్రఘోష్, యం. బి. బి. యస్. (కలకత్తా), ఆయుర్వేద ఆచార్య.
సాధనఔషధాలయ రోడ్డు, కలకత్తా - 48

ఆంధ్రప్రదేశ్‌లో సోల్ ఏజెంట్లు: శ్రీనివాస మెడికల్ & ఫ్యాన్సీమార్ట్, రేపల్లె
బ్రాంచీలు: 595 ఫస్ట్‌ఫ్లోర్, వతంగి బిల్డింగ్, సిద్దెంబర్‌బజార్, హైద్రాబాద్
10/19 రాంగోపాల్‌స్ట్రీట్, విజయవాడ — 1

అక్షరతూణీరం

ఆరోపిస్తున్నాను నేను....

లోకరాజ్యం పొరుదుగా అక్షర మీద దుర్యోధనుడు దౌర్జన్యం చేస్తున్నాడు. కౌరవ రాజ్యం నశ్యుడుగా, హక్కులు కలిగిన వ్యక్తిగా బాధ్యతలు గుర్తించిన కవిగా నేను ఆరోపిస్తున్నాను ఈ జనవంచకులపైన అభియోగం!

ఆంగ్లేయ సర్కారు మృత్యుశేషనల్లో కత్తివంటి కలంచేబట్టాను. స్వాతంత్ర్యోద్యమరం విజయ శిఖరానికి చేరే చారిత్రక ప్రభాతవేళలో నా వ్యక్తిత్వం తాయారయ్యే విప్పాత్రలో సాగింది పదవాలు గేళ్ళ ఇంగ్లీషుసర్కారు ఉన్మాదవిజృంభణంలో కలానికి కరవూ చురకూ ఎక్కించాను. నమవాదనమరం భూమిపుత్రులూ నెత్తుటేళ్ళలో కన్నీటి వరదలలో మునిగినానే చారిత్రక మధ్యాహ్నవేళలో నా వ్యక్తిత్వం పూరా విప్పారింది.

ఈ పదవాలు గేళ్ళలోనూ జనరానుడు కష్టాలపనవాసం చేస్తున్నాడు చింతల బొంతలు ధరించాడు. కడగళ్ళ కందమూలాలు భుజించాడు. కెంట్రుకలకు బదులుగా వెతలు జడలు కట్టాయి మనులమధ్యగారా రాక్షసులమధ్య జీవించాడు సుఖం నీకు, దుర్మంత్రాంగం రావణాసురునిచెరలో, కోకృష్ణుడిండ, దుష్టశకునాల రాక్షస స్త్రీల మట్టడిలో, అరికి కరిగిపోయింది ప్రజాప్రియులజటాయువులు, ఒకరు కాదిద్దరు కాదు, రెండువేలమంది, రాక్షసునితో పోరాడింది, జే పోర్పణం చేసుకొన్నారు వేరం సమస్తం లంకారాజ్యమైంది. ఆంధ్రవసుంధర విధవరాలైంది. ఆమె కడుపున కాసిన బిడ్డలకు దక్కకుండా, రాజ్యాధికారాన్ని భూభోగాన్నీ, ధనానుభవాన్నీ, ఆవుతోలు కప్పుకొన్న తోడేళ్ళు దురాక్రమించుకొన్నాయి ఇది ఒక కన్నీటిగాథ మనం వుంటున్నది. ఇది నిరాశల కనుమ మనం చిక్కుబడింది. ఈ దైన్యమూ దారిద్ర్య పోయేది లేదా ఏమిటి? దేశంపదనాన రాశాచంద్రుడు బంగారు బొట్టు అయ్యేదెప్పుడు?

ఎన్నికలు వస్తున్నాయంటే ఆనాటి పుత్సాహం నన్నగిల్లి పోతోంది ఎందుచేత? ప్రజాతంత్ర పాధనోపకరణాలపట్ల నైరాశ్యంతో నూడిన నిస్పృహ కాటుక పొగలాగా ఆవరిస్తున్నది మన జీవితాకాశాన్ని ఎందుచేత? ఆయుధాలతో తప్ప ఈ అమానుషం మనకెదగదనే తెగింపు నరాలలో మంచు కలి ఘనీభవిస్తున్నది ఎందుచేత? ఎర రంటారు దీనికి బాధ్యులు? ప్రజాస్వామ్యంలో ఆత్మవిశ్వాసం దీపం వెలుగుతుందనుకొన్నాను రాజకీయ జీవితంలో ప్రజా స్వయం నిర్ణయాధికారం వృద్ధిచెందుతుందని ఆశించాను అయితే ఆశలు నడుము విరిగి మూలబడ్డాయి. తమ బతుకును తమ ఇచ్ఛకచ్చిన విధంగా మలచుకొనే అవకాశంక్రమేపీ కుంగి కుంగిపోతోంది. కానవ నిర్మాణంలో ప్రజాహృదయాంధ్యనించడంగాక, ప్రభు సంకల్పమొక్కటే చెలామణి అవ్వడంలోపోట్టేస్తోంది. కానవ సభలో సంఖ్యాబలమొక్కటే యాబత్ రాష్ట్రీయ ప్రయోజనాల జోడుగుర్రాలు ఆగారవం వాయిదాలతో, తంటి సాకులతో అగౌరవపరుస్తున్నది. వృత్తి కళాశాలలలో కొన్నిచోట్ల సీట్లు కేటాయింపులకు లోనౌతున్నాయి కీపార్సు అనేది పౌరుత్వానికి పర్యాయపదమయ్యే ప్రమాదం హెచ్చౌతున్నది.

విద్య కంకపాలై సంస్కృతి కట్టుబడ్డ రంగా మన కళ్ళముందుంచా? స్వాతంత్ర్యం(?) రాక ముందుండిన ఉత్సాహం జోడు కంచు కాగడాలు వేసి వెదికినా నేడు కనిపించడంలేదు ధిక్కార మహాకావ్యం మూకడి పోయింది. ఉదాత్త ఆశయం మసగుగున పడింది. ఉత్తమ కళాఖండాలని చెప్పదగినవి ఈ పదుకాలగేళ్ళలో చిలకేటుగానాని కనిపించవు కళాకారులలో ముదితరం భద్రత కోసం పాకులాడగా కొత్తతరం నిరసం పాలైంది. ఒకదానికొచ్చు మరోదానికి పుచ్చు! ఒకటి పైపారి మెప్పుల కోసం మెహర్బానీలకోసం లాభసాటి పదవులకోసం ప్రభువుల ప్రాపకం కోసం ఎగబడుతుంటే, మరొకటి ఆశాల మనోజార్ధ్యానికీ, ఆత్మ న్యూనతా వ్యాధికీ లోబడి, చీకటి తప్పులనూ హత్యలనూ జీవిత నిరాశనూ నిరుద్యోగ హృదయకల్యాలనూ నిరవకాశ దుస్సాహసాలనూ ఇతివృత్తాలుగా చేసుకొని, బురదలో దిగబడుతోంది. రేడియో, అకాడమీ, సబ్‌కమిటీ, కమిషన్ వంటి ఆయుధాలతో కళాత్రకులను కళావంతుల జాతిగా మార్చేపీలను ప్రభుత్వం పూర్తిగా వినియోగించుకొంది. ఇది ఎంతవరకు విజయవంతమైందంటే మరో విషయం. ప్రయాణ భత్యాల కోసం అకాడమీ సమావేశాలకు వెళ్ళి వారిమీదనో వీరిమీదనో పద్యాలు కట్టే దురవస్థ దుస్సహమైంది. అవి వ్యక్తరణలూ, కృతి స్వీకరణలూ, ప్రాపారంభోత్సవాలూ, కళాకారులమీద పలుకుబడిని యినుకుడింపుకలిగాయి. ఈ లోపల యువకళాకారులేమైనట్టు? బస్తీలలో ప్రచురణకర్తల వద్ద ద్వారపాలకులుగా, భిక్షాస్థులుగా, వందిమాగధులుగా కొందరు తయారయ్యారు. సినిమాలలో కళాస్వేచ్ఛకు తలుపులు విరిచెట్టి, నిర్మాతలవద్ద పోదరకళాకారులమీద చారులుగా, ప్రతిపదకులుగా, కొందరు గుమాస్తాదారు. ఒకవైపు కుమ్మక్కైన శోభాదరిద్రమైన అనుబాదకృషి ఒక చీకటింటి క్షుద్ర పరిక్రమగా మారగా, మరో వైపు చిత్రకళాధారపున్న జాస్తవ సంపన్న తకు కలిగా జీవిత గాంభీర్యానికి విపరీత ప్రతిరూపంగా తయారై, స్వచ్ఛంద సుందర కళాసృజన కొడిగట్టిపోతోంది. కళ ధనానికి దాసి అయింది. కళాకారుడు సామాన్యంగా రాజ్యాధికారిగో ధనాధికారిగో కింకరుడయ్యాడు. ఈ కళాశూన్యతానికి బాధ్యులెవరు?

ప్రజా జీవితం పరిశుభ్రంగావుంటే సంస్కృతి కూడా సంపన్నమయ్యేది అయితే తద్విన్నపైపోయింది. కింది నుంచి పైవరకూ ప్రజాహృదయం తూట్లు పడిపోయింది. ఒకరి నొకరు, వారి నింకొకరు, ఇంకొకరిని మరొకరు ఆశ్రయించుకొని, తమ తమ కార్యాలు చక్కబెట్టుకోవలసిన అగత్యం ఏర్పడింది ఎన్నో పదవ కళాసంగల గ్రామాధ్యుదయ పథకాలూ, పరపతి సంఘాలూ, గ్రామీణ బ్యాంకులూ, సమితులూ, అన్నీ స్థానికంగా పెత్తందారులకో, కేంద్రాలలో శాసనసభ్యులకో, మంత్రులకో, అధికారం, పలుకుబడీ, లాభం చేకూర్చే పనిముట్లయ్యాయి. లంచంలేనే మంచం దించడమనేది పోయింది. పనుల జరగాలంటే ఎన్నికలలో ఓట్లు ఇవ్వాలనే ఒత్తిడి ఎక్కువైంది. ప్రతిపక్షాలకూ ప్రజలకూ మధ్య పరస్పర అవిశ్వాసాన్ని కల్పించే ప్రయత్నాలు జోరైనాయి. ఇక పాలకపక్షం మూకుమాకుం లేనేలేదప్పుడు, ప్రజలు "విధిగా", కత్యంతరంలేకుండా పాలకపక్షం రథచక్రాలకు కట్టుబడి పోతకప్పుడు, అనే భావాన్ని కలిగిస్తున్నారు ఇది ఏకపక్ష నియంతృత్వం కాకుండా మరేమిటి? ప్రజా ప్రయోజనంతో లోపించినప్రజాతంత్రం, ప్రభుదుష్తంత్రంకాక మరేమిటి? మౌనం, దబాయింపు, అందం, ఆత్రత పక్షపాతం, కుల స్వార్థం, మతాతత్వం - ఇన్నిరోగాలమధ్య సామ్యవాదవ్యవస్థ మనేదేది, ప్రజాతంత్రం అయినా యథార్థమయ్యే అవకాశముందా?

ఏదో అభివృద్ధి జరిగిందంటారు. లెక్కలు చూపుతారు. ఒకవదంను అభివృద్ధితోబాటు ఒక ఫర్లాంగు తైన్యం కనిపిస్తుంటే కాదనగలరా? ఒక ప్రాజెక్టును చూపుతారు. ఆప్రాజెక్టులో ఎన్నిలక్షలు కాంట్రాక్టర్లకూ ఇంజనీర్లకూ మింగుడుపడ్డారో చూపగలరా? పాఠశాలలు కళాశాలలు కొత్తవి చూపుతారు. విద్యరానివారు శేకం లో యింకా ముప్పాతికపరంతు ఉన్నారనేది నిరాకరింపగలరా? అకాడమీలు చూపుతారు. కళాకారులలో నిర్బంధత్వం ఏమైందో, ఆత్మగౌరవం ఏమైందో, గౌరవకరమైన సంపాదన ఏమైందో స్వచ్ఛంద సృజనా కళాకారులు ఏమయ్యారో చూపగలరా? మీకు నరవంచకులు కాకుండా కళాకారులు జాతిద్రోహులుకాక మరెవరు? స్వాతంత్ర్యోద్యమ సంప్రదాయాలను కాలదన్నిన కాలకింకరులుకాక మరెవరు?

ఈ మాయామారీచపాలనలో పదాలకు అర్థాలే మారిపోతున్నాయి. ప్రభుత్వ విమర్శ శేత్రద్రోహంగా అపనిందపడే దురవస్థ ప్రాప్తించింది. శేత భక్తి అంటే ప్రభుభక్తిగా రూపొందపోతున్నది. అర్థిక పాత్రులతో సంపోట్లాడినవాడు కర్గలకోన్ని కెచ్చగొట్టే వాడుగానూ సంఘశాంతికి ఉపద్రవకారిగానూ పరిగణింపబడుతున్నాడు. రాజ్యాంగంలో సంఘటన వ్యవస్థలో పెనుమార్పులు కోరేవాడు హింసావాదిగా జమకట్టబడుతున్నాడు. ఒక కొత్తమతం - ఏకపక్ష రాజ్యాంగమతం - అమలులోకి వస్తోంది. న్యాయస్థానాలకు మనుపు వుండిన గౌరవం ప్రజలలో తొలగిపోతోంది ధర్మానికీ, న్యాయానికీ మధ్య దూరం ఎక్కువ అవుతోంది 'ఎగ్జిక్యూటివ్' అనేది సర్వశక్తిమంతమయ్యే ప్రమాదం మనలను ఎదుర్కొంటోంది.

ఈ సత్యాహింసల భూమిలో దొరతనంలో తొట్టతొలి బలి సత్యాహింసకే. గాంధీజీ పేరుచెప్పుకొని, దుర్నయాలు కాయలమ్ముకొనేవారు ప్రజలను వంచించేముందు గాంధీజీ వారసత్వాన్నే వంచించుకొన్నారు. లోకవంచనకు ముందు ఆత్మవంచన చేసుకొన్నారు.

ఈ పరిస్థితుల్లో నిజాయితీ నీతీ కలకళాకారుడు నెత్తుడిపడి మనగూడదు ఆత్మ ఆక్రందనానికి చెవులు మూసుకొంటేనే, ప్రజల ఆక్రందనానికి చెవులు మూసుకోగలము. ఈదుస్థితిలో ధిక్కారమే ఉచితమైనది ఖండనమే కర్తవ్యమైనది. పదుకాలగేళ్ళ తర్వాతకూడా ప్రజల మనస్సులనుండి రచయితల మనస్సులనుండి అసంతృప్తి అన్నిజ్వాలలను తొలగించలేకపోయిన ఈ అధికార తన్కులమీద 'వంచన' నేరం ఆరోపిస్తున్నాను మంటల నాల్కలతో ఘంటారంతంతో కాలమే అన్యాయంతో నిజాదం చేస్తున్నది, విరోధిస్తున్నది. ఈ సంరంభంలోనే జాతికి కుక్షపక్షం ప్రారంభం కాబోతుంది!

సంక్రాంతి

శ్రీమధ్యాహ్నపురామస్వామి

వచ్చింది, వచ్చింది, సంక్రాంతి!
తెచ్చింది మా కెంతో శుభకాంతి!

పిన్నలకు పెద్దలకు
పండుగై - తాను
పసిడికాంతులతోడ
పయనమై వచ్చింది!

బంగారు కాంతుల
బంతిపూలతోడ
చామంతి కాంతులు
చెంగున తెచ్చింది!

ఘల్లుఘల్లున మ్రోగు
గంటల రవళితో
గంగిరెడ్లనుగూడి
గభగభ వచ్చింది!

'కొక్కొరొకో'యనెడి
కోళ్ళ పందెములతో
పల్లె హృదయాలకు
పొరుపము నిచ్చింది

వచ్చింది, వచ్చింది, సంక్రాంతి!
తెచ్చింది ఘనమైన శుభకాంతి!!

మహాసభ విశేషాలు

(రేపటి తరువాయి)

యించుమించు పూర్వంమాదిరిగా పుండడమో లేదా తగ్గడమో జరిగింది, వారి స్థితి కతుల్లో చెప్పతోతగిన మార్పు ఏమీ రాలేదు చివరకు అధికార లెక్కలప్రకారం కూడా, ఉత్పత్తితో వేతనాలను పోల్చి చూసినప్పుడు, వేతనాల నిష్పత్తి 1957లో ఉన్న 18 2% నుండి 1958 లో 15.7% కు పడిపోయింది

నిరుద్యోగమూ, పూర్తిపని లభించకపోవడమూ, బడుగువేళాల్లో ముఖ్యమైనట్టి, కార్యతమైనట్టి సమస్య. చాలా ఆఫ్రికా దేశాల్లో పేదరికం, నిరక్షరాస్యత లల్లో జీవనమూ, బలవంతపుపని, జాతి వివక్ష వగైరా బ్రతుకే యిప్పటికీ కార్మికులకు దక్కుతున్నది

దోపిడీ ఉద్ధృతంకావడంవలన, వివిధ తరహాలకు చెందిన గ్రామిక ప్రజలు ఎక్కువగా ట్రేడ్‌యూనియన్లలోనికీ, ఆర్థిక, రాజకీయ రంగంలోకీవస్తున్నారు.

అధిక వేతనాల, జీతాల కోసమూ, పనికంటుల తగ్గింపుకూ సాంఘిక భద్రతా చర్యల స్థాపనకూ, వాటి విస్తృతికీ, నిరుద్యోగ తొలగింపు వగైరాల కొరకూ, కార్యాచరణలో విశాలమైన ఐక్యతను సాధించవచ్చు, అట్టి ఐక్యతకప్పనిసరిగా సాధించాలికూడా. ఈ పోరాటాలు, గుత్తపెట్టుబడుల ప్రాబల్యాన్ని నిరోధించుటకూ, ప్రజాస్వామ్యాన్ని విస్తృత పరిచేందుకూ, శాంతి, సాంఘికాభ్యుదయమూ సాధించేందుకూ జరిగే పోరాటాలకూ సన్నిహిత సంబంధమున్నదని ప్రధానకార్యదర్శి నివేదికలో చెప్పారు.

ప్రపంచ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి ఇబ్రహీంఆలేరియా తన నివేదికలో ట్రేడ్ యూనియన్ కార్యకలాపాల పరిణామాన్ని గురించి, వలస విధానాన్ని అంతంచేయడానికి అవసరమైన పోరాటమ గురించీ వివరంగా చెప్పారు మానవజాతి అభివృద్ధిలో సోషలిస్టువ్యవస్థ నేడు నిర్ణయాత్మకశక్తిగా దూసుకొచ్చినప్పటినుండీ, ఏకైక సైనికసామ్రాజ్యవాదులను "కెళ్ళి పొమ్మనీ, మా మిత్రులు మరియుంతో మా వ్యవహారాలను మేమే నిర్వహించుకోగలమనీ" చెప్పగలదు.

మహాసభ చర్చలు

చర్చలు నివేదికపైనా, ముసాయిదా కార్యక్రమంపైనా పదిరోజులు సాగాయి. 97 దేశాలనుండి వచ్చిన ప్రతినిధులూ, అన్ని సంస్థలవారూ ఒక్కొక్కరూ వచ్చి తమ తమ అనుభవాలను చెప్పారు, ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు డాక్యుమెంట్లను ఆమోదించారు.

మహాసభ కార్యక్రమాన్ని ఆమోదించిన తర్వాత, ప్రస్తుత సమస్యలపై అనేక డాక్యుమెంట్లను ఆమోదించింది. ఈ మహాసభ క్యూబా ప్రజలకూ, ఆసియా గ్రామిక వర్గానికీ గాఢాభినందనలు తెలియ చేసింది; క్యూబా ప్రజల వీరోచిత పోరాటానికి ప్రపంచకార్మిక వర్గం అండదండలుంటాయని చెప్పింది ఆఫ్రికాయా ప్రజలూ, కార్మికులూ సాగిస్తున్న వీరోచితపోరాటాన్ని, మరింత బలంతో ప్రపంచ కార్మికులూ, ట్రేడ్ యూనియన్లూ బలపరచవలసిందిగా మహాసభ విజ్ఞప్తి చేసింది. పోర్చుగల్‌లో ఫాసిస్టు పాలనను ఖండించ వలసిందిగా ప్రపంచ కార్మికులకు మహాసభ విజ్ఞప్తి చేసింది, ప్రజా స్వామిక హక్కుల, ట్రేడ్ యూనియన్ హక్కుల పునరుద్ధరణకు పోర్చుగీసు ప్రజలు సాగిస్తున్న పోరాటంపట్ల సౌహార్దతను వ్యక్తంచేసింది.

దక్షిణాఫ్రికాలో అనుసరిస్తున్న అనవ్యవహరమైన సాంఘిక వివక్షతా విధానానికి వ్యతిరేకంగా ఆప్రజలు సాగిస్తున్న పోరాటానికి సౌహార్దత వ్యక్తం చేసేటందుకుగాను, ప్రపంచ వుంతటా కార్మికులు 1962 ఫిబ్రవరి 26 తారీఖును సౌహార్దదినంగా జరపవలసిందిగా మహాసభ విజ్ఞప్తి చేసింది.

దక్షిణ వియత్నాంలోనూ, లావోస్‌లోనూ అమెరికా జోక్యాన్ని మహాసభ ఖండించింది. కొరియా ప్రజలు తమ దేశాన్ని బహుపరచు కొనుటకు గావిస్తున్న పోరాటానికి తన సహకారాన్ని మహాసభ వ్యక్తం చేసింది.

పెరూగ్వేలో ప్రజాస్వామిక, ట్రేడ్ యూనియన్ హక్కులను అణచి వేయడమూ, అక్కడ సాగిస్తున్న దురంతాలనూ మహాసభ ఖండించింది. గ్రీసులో ట్రేడ్‌యూనియన్ హక్కులనూ, ప్రజాస్వామిక స్వాతంత్ర్యాలనూ పునరుద్ధరించాలనీ, అజ్ఞాతవాసులనూ, ట్రేడ్ యూనియన్ కార్యకర్తలనూ, రాజకీయ ఖైదీలనూ విడుదల చేయాలనీ కోరింది. స్పెయిన్‌లో ప్రజాస్వామ్యమునూ, స్వాతంత్ర్య పునరుద్ధరణనూ, ఆ దేశ ప్రజలు కొనసాగిస్తున్న పోరాటానికి మహాసభ సంపూర్ణ అండదండలనిచ్చింది.

కాంగో సమైక్యతకూ, స్వాతంత్ర్యానికీ హామీ ఏర్పరిచేందుకుగాను బెల్జియం కార్మికులు సత్వరచర్య తీసుకోవాలని విరాసను కోరింది. ట్రేడ్ యూనియన్ ఉద్యమంపై నిర్బంధ చర్యలను ఉపసంహరించవలసిందిగా ఇరాక్ ప్రధాని ఖాసీంను మహాసభ తంతి ద్వారా కోరింది. చట్టవిరుద్ధంగా అరెస్టు చేసిన ట్రేడ్‌యూనియన్ కార్యకర్తలను విడుదల చేయవలసిందిగా పెరూ ప్రభుత్వాన్ని కోరింది.

ప్రపంచ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు మహాసభకు వీసాలనివ్వని నిరాకరించిన కాంగో, మెడగాస్కర్ ప్రభుత్వాలకు తన నిరసనను తంతి ద్వారా తెలియజేసింది. ట్రేడ్ యూనియన్లపై నిర్బంధ చర్యలు కొనసాగిస్తున్న కామెరూన్లు, ఇరాక్ ప్రభుత్వాలను ఖండిస్తూ తంతులను పంపింది డోమినికన్ రిపబ్లిక్కు అంతరంగిక వ్యవహారాల్లో అమెరికా జోక్యానికి తీవ్ర నిరసనను తెల్పుతూ ఐక్యరాజ్యసమితికీ మహాసభ ఒక తంతిని పంపింది.

మహిళా కార్మికుల సమస్యలను గురించి, రెండవ అంతర్జాతీయ ట్రేడ్ యూనియన్ మహాసభ జరపడానికీ, వృత్తిశిక్షణపై అంతర్జాతీయ మహాసభను జరపడానికీ మహాసభ నిర్ణయించింది.

మహాసభ ఆమోదించిన సాంఘిక భద్రత హక్కుల్లో యీ విషయం పేర్కొన్నారు. సాంఘిక భద్రతా పద్ధతులు కార్మికులకు అలవెన్సులద్వారా (నగదు లేదా వస్తురూపం) మూడాలు జీవనానికి సాధనాన్ని ఏర్పరచాలి, కార్మికులకూ, వారికుటుంబాలకూ ఉచిత వైద్యసదుపాయాలను కలుగచేయాలి, కార్మికులకు పనిలో రక్షణ, ఆరోగ్య పద్ధతులకు గ్యారంటీ ఏర్పరచాలి. వేతనం కోల్పోకుండా తక్కువ పని గంటలకూ, వేతనపు చెల్లింపు సెలవులకూ యివ్వాలి, సాంఘిక భద్రతా హక్కు, ఎట్టి వివక్షతా (జాతి, లింగమూ, మతమూ, వయస్సూ, లింగభేదమూ లేకుండా) అందరికీ సమానంగా ఉండాలి.

ప్రపంచ కార్మికులకు మహాసభ యీ విధంగా విజ్ఞప్తి చేసింది:

"కార్మిక ప్రజలారా! ఐక్యతపై దృఢంగా పోరాటాన్ని జరపండి కార్మికుల యోగక్షేమాలకోసం, భూమిపై స్వేచ్ఛా-శాంతి కోసం, యావత్తు మానవజాతి సుఖమయమైన భవిష్యత్తుకొరకు మీ శక్తులన్నింటినీ ఐక్యం చేయండి.

మనమందరంకలిసి ముందడుగువేద్దాం. సోషలిజం నిర్మాణంకోసమూ, స్వాతంత్ర్యమూ, ప్రజాస్వామ్యమూ, శాంతి కొరకు జరిగేపోరాటాలలోనూ విశ్వాసముంచి, ఉత్తేజంగా మనం పరం ముందడుగు వేద్దాం. "ప్రపంచకార్మికులారా! ఏకంకండి."

రక్తభూమి

(రేపటి తరువాయి)

సాయం చెయ్యటం పోయి, డబ్బుం డోళ్ళ మాటునిని మమ్ముల్ని కొడతాని కొచ్చారా? కొట్టిపాండి" అంటూ మంగులు ముందుకెళ్ళబోతే క్రిష్ణయ్య అతన్ని వెనక్కి లాగేడు

"మంగులు, అది వాళ్ళు తెలుసుకోవాలి కొట్టమని ముందుకెళితే కొట్టితే కొట్టేస్తారు"

మంగుల ఎగిరిపడ్డాడు చెంచయ్య కళ్ళను క్రిష్ణయ్యపై విసరనే విసిరాడు. తన వద్దనున్న కర్రతో క్రిష్ణయ్య ఆ దెబ్బను తట్టుకొని తిరుగుడూ చివరటం మొదలెట్టాడు ఇక రామయ్యకూడ కర్ర బరాటులు కొట్టుతూ మీద కొచ్చి పడ్డాడు. ఇక వీళ్ళక్కూడా రోషం వచ్చేసింది. వాళ్ళదిగ్గరనున్న ముల్లు కర్రలతో అందరూ సిద్ధంగా నిలబడ్డారు. మీ దికి వస్తే వాళ్ళేద్దా మన్నట్లు కాపుకాసి నిలబడ్డారు.

వాళ్ళు ప్రవాహంలా మీద కొచ్చేశారు' తుపటపమని రెండు పార్టీల వాళ్ళ కర్రలూ కలిశాయి! క్రిష్ణయ్యకు దెబ్బతగిలింది. మిగిలిన వాళ్ళు - దుక్కిఎడ్లపెబడి చితక బాత్తున్నారు. దెబ్బలకోర్వలేక ఎడ్లు పట్టేస్తు తెంచుకొన్నవి. పిరికివిరోకజాడించాయి. మొసకమురని బుసలు కొడుతూ దెబ్బలతిన్నకొద్దీ రెచ్చిపోతూ వాళ్ళమీదికి ఎగబడ్డాయి. అందినవాళ్ళనందినట్లు ఆ కర్రలపాటికే కొమ్ములపైకేసి విసిరి పేస్తున్నై వాటి దాడికి జడిసి వాళ్ళు పెన్నుచూపారు.

* * *

వాళ్ళను పూర్తిగరకూ తరిమి రామయ్య, చెంచయ్యలు భద్రయ్య యింటివైపు వెళ్ళారు. క్రిష్ణయ్య బృందం సేరగా మంజారావు గారింటికి పరుగెత్తి వచ్చింది తీరా యింటిముందు కెళ్ళి క్రిష్ణయ్య కండ్లుతిరిగి పడిపోయాడు. డాక్టరుగారు యింటివద్ద లేడు కేసులు చూచుకోవానికి వూరులోకివెళ్ళాడు క్రిష్ణయ్యను ఎత్తి బల్లమీద పడుకోబెట్టేలోగా మంజారావు రాసేవచ్చాడు ఇంచుమించు అందరిగుడ్డలమీదా నెత్తురు మరకలు చూచాడు క్రిష్ణయ్య తలపై తగిలిన గాయంతో చొక్కా బాలాపరకు తడిసి రక్తమయమైవుంది.

తీయన్ని చూడగానే అందరూ గాడవపడ్డాడు.

"ఏంజరిగింది?" అందరికేవు తిరిగడిగాడు

"ఇదే, జరిగింది." తమకు తగిలిన దెబ్బలూ, క్రిష్ణయ్య తలపై దెబ్బనూ చూపిస్తూ అందరూ ఏకగొంతుతో పలికారు.

మంజారావు, క్రిష్ణయ్య దగ్గరకెళ్ళి దెబ్బ చూశాడు. దెబ్బ ప్రమాదమైందికాకపోయినా పెద్దగా తగిలింది.

మంజారావు ఇంజక్షనుచేసి తలకు కట్టుకట్టాడు. కట్టిన కాసేపటికి క్రిష్ణయ్య తేరుకొన్నాడు. కోపంగా అడిక్కొరికి వెళ్ళిపోయాడు. మంజారావు సంచం తీయించి పండుకోమని, బలవంతాన అతన్ని పండుకోబెట్టు చేశాడు అంతలో, యితని తండ్రి నారయ్య, భార్య చిన్నమ్మ దడదడలాడుతూ వచ్చి మంచాన్ని చుట్టేశారు. కొడుక్కు తగిలిన దెబ్బచూసి నారయ్య గుబగుబలాడాడు ఎందుకు వెళ్ళావీ, ఎందుకు తగలాలీ, అని ఆవేశంతో మంజారావు చేసి చూశాడు. ఇదంతా ఆయన మూలాన జరిగిందేనని లోలోన తిట్టుకొన్నాడు. అంతకన్నా పైకి ఏమీ అనలేక పోయాడు

కానీ, చిన్నమ్మ, ఆ నెత్తురు చూచి గుండె ధైర్యం చెడగొట్టుకొంది పొంగి పొర్లి వచ్చిన దుఃఖాన్ని ఆపుకోలేక కాకోరం పెడుతూ, భర్తపైకి పడింది. అలా పడిన చిన్నమ్మ తలపై చెయ్యాంచి క్రిష్ణయ్య నిమురుతూ "ఏడ్వకు చిన్నీ. బలముంటేనే యుద్ధరంగంలో జయమున్నాపు గుర్తుందా? నువ్వన్నదే నిజం! బలం లేక పోడిపోయాం. ఇకనుంచైనా ఆ బలాన్ని చేకూర్చుకొనేట్టు మమ్మల్ని ప్రోత్సాహపర్చు" అన్నాడు. దానితో చిన్నమ్మ ఏడ్పుపట్టింది. చెంపల వరకూ కారిన కన్నీరు తుడుచుకొని భర్తవేపు పుత్రేజకంతంగా చూచింది. ఆ క్షణంలో ఆమె కన్నుల్లో చెలరేగిన నిప్పురవ్వలు అతనే చూడ గలిగాడు (సశేషం)

చుక్కెదురు

శ్రీ ఘట్టి కృష్ణమూర్తి

కోటయ్యమంత్రికి గోవిందారామ
ఆటవిడుపొచ్చింది గోవింద
పల్లెలకు తరలాడు గోవిందారామ
పిరమేశాడయ్య గోవింద
వీధివీధి తిరిగి గోవిందారామ
వేసారి పోయాడు గోవింద
ఇంటింటికీ వెళ్లి గోవిందారామ
ఇరుకులో పడ్డాడు గోవింద
పల్లెలో ప్రజలంత గోవిందారామ
బహు తెలివిగలవారు గోవింద
కూటికీ పేదలే గోవిందారామ
గుణములో పెద్దలు గోవింద
గుడిసెల్లో వారంత గోవిందారామ
గుమిగూడి వచ్చారు గోవింద
కడగండ్లరాజ్యంలో గోవిందారామ
కష్టజీవులు వారు గోవింద
రామరాజ్యమ్ములు గోవిందారామ
భూమిలేనివారు గోవింద
పాటుపడుదామంటె గోవిందారామ
పనులు దొరకనివారు గోవింద
మంత్రిచుట్టూ చేరి గోవిందారామ
మాట లడిగారయ్య గోవింద
మమ్ముల్ని చూడగా గోవిందారామ
మా పూరు వచ్చారు గోవింద
మంత్రియైనన్నాళ్లు గోవిందారామ
మేము కనబడలేదు గోవింద
మా పూరికొంపలకు గోవిందారామ
మారాజులొస్తార! గోవింద
గంజిత్తాగేవారి గోవిందారామ
ఘనత్వ మేముందిలే గోవింద
కోట్లు సంపాయించి గోవిందారామ
ఓట్లడగ వచ్చారా గోవింద
పదునాలుగేండ్లుగా గోవిందారామ
బాధలే మావంతు గోవింద
మూడుసారులు మిమ్ము గో॥ రా॥
ముద్దుగా పంపాము గోవింద
మాటలన్నీ మాకు గోవిందారామ
మూటలన్నీ మీకే గోవింద
ఆటవిడుపుగవస్తే గోవిందారామ
ఓటెవ్వరిస్తారు గోవింద
మాటమర్మాలకే గోవిందారామ
దోటెవ్వరిస్తారు గోవింద
కూటికి లేకనే గోవిందారామ
కుమిలి పోతున్నాము గోవింద
అరచేతి వైకుంఠం గోవిందారామ
తిరకాసులో పడెను గోవింద
ఆదుకొనువారితో గోవిందారామ
వాదులాడము మేము గోవింద
ఆపదకి మీరంత గోవిందారామ
అక్కరకు రారయ్య గోవింద
ఏరు దాటించుకొని గోవిందారామ
తెప్ప కాల్చుదురయ్య గోవింద
చెట్టుపేరుచెప్పి గోవిందారామ
కాయలమ్ముదురయ్య గోవింద
మీ గుట్టుమట్టులూ గోవిందారామ
మీముందె చెబుతాము గోవింద
మమ్ము విసిగించకా గోవిందారామ
మరియాదగా పొండి గోవింద
మా తరఫునున్నాడు గోవిందారామ
మావాడు ఎర్రన్న గోవింద
మా బ్రతుకుపంటండిగోవిందారామ
మాకు మెతుకులు పెట్టు గోవింద
అతకదిక మీతోను గోవిందారామ
అందుకోండి సలాము గోవింద
గుడిసెల్లో వారంత గోవిందారామ
గుమిగూడి అడిగారు గోవింద
గుటకలుమ్రింగుతూ గోవిందారామ
గుడ్లు తేలేశాడు గోవింద

ప్రపంచంలో కోకో పంటను పండించే దేశాల్లో ప్రథమ స్థానంగల దేశం ఘనా ఘనా రైతు కోకో పంటను కోస్తున్న దృశ్యం.

చిత్రజగత్తు

(రేపటి తరువాయి)

మైన పద్ధతి.

ఈనాడు మన దేశంలోవున్న వివిధ భాషలలో ప్రజలు మెచ్చే చిత్రాలు కొన్ని తయారవుతున్నాయి. వాటిలో కొన్నిటికి ప్రభుత్వం బహుమానాలు కూడా ఇస్తున్నది. ఈ మంచి మంచి చిత్రాలను అన్ని భాషలలోకీ డబ్ చెయ్యటానికి ప్రయత్నాలు జరిగితే అందువల్ల కొన్ని విధాల లాభం ఉంటుంది దేశంలో అన్ని ప్రాంతాల ఇతర ప్రాంతాల కళాకారుల పరిచయమవుతారు. ఒకరు సాధించే కళా విజయాలు మరొకరికి తెలుస్తాయి. మిగిన ప్రాంతంనుండి మరొక ప్రాంతం నేర్చుకోదగిన విషయాలుండవచ్చు. మొత్తంమీద దేశం ఐక్యత పొందటానికి సినిమా చిత్రాలు కూడా తోడ్పడాలంటే డబ్బింగ్ చిత్రాలు ప్రస్తుతానికి కొంతవరకైనా ఉపయోగపడగలవు.

—శ్రీ కొడవటిగంటి

ఛాయా నాటిక

(7 వ పేజీ తరువాయి)

తను ఆర్థిక సహాయం చేసి ప్రోత్సహించాలి.

ఆంధ్రనాటక రంగంలో అమితాసక్తి కలిగిన ఆంధ్ర విశ్వవిద్యాలయ రిజిస్ట్రారు శ్రీకూర్మాచలంగోపాలస్వామి గారి కృషిఫలితంగా- ఆంధ్రవిశ్వవిద్యాలయంలో నాటకరంగ విభాగాన్నొకటి ఏర్పాటు చేశారు. ఎంతో పేరు ప్రఖ్యాతి ఆర్జించుకొన్న కవిరాజు శ్రీ వి. వెంకటేశ్వరరావుగారు ఈ విభాగానికి దర్శకులుగా వుండడం ఎంతో ముదావహం. ఛాయానాటక ప్రదర్శన విషయంలోకూడా ఆంధ్ర విశ్వవిద్యాలయ నాటక విభాగం కృషి చేయగలదని ఆశిద్దాం! ఈ విధంగా ఆంధ్రదేశంలో ఛాయానాటక కళను ప్రజలకు దగ్గరగా తీసికొనివెళ్ళే కార్యక్రమాన్ని మనం చేపట్టాలి

ఆంధ్రప్రజానీకానికి
సంక్రాంతి శుభాకాంక్షలతో!
అతి త్వరలో!
శ్రీ వెంకటేశ్వర రాధాకృష్ణ మూవీస్ వారిచే
శ్రీ వేంకటేశ్వరం
(శ్రీమధ్యాహ్నభాస్వామి మహాత్మ్యం)
పూర్తి పంచరంగుల చిత్ర